

పత్తి రైతుకు దన్ను



- కనీస మద్దతు ధర లభ్యం
- అందుబాటులోకి కపాస్ కిసాన్ యాప్
- దళారులకు అడ్డుకట్ట వేస్తూ సీసీఐ నిర్ణయం
- ఈ ఏడాది క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8,110

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆరుగాలం కష్టపడి తెల్లబంగారాన్ని పండించినా నష్టపోతోన్న రైతన్నకు దన్ను ఇచ్చేలా.. దళారుల దోపిడీని అరికట్టేలా.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. పత్తి రైతులందరూ కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) పొందేందుకు వీలుగా 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌లో నమోదు చేసుకుని రైతులు తాము పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు నేరుగా విక్రయించేందుకు తొలిసారిగా ఈ యాప్‌ను సీసీఐ అందుబాటులోకి తెచ్చింది. రైతులకు మద్దతు ధర దక్కేలా చేయడమే ఉద్దేశంగా సీసీఐ ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి సీసీఐ కేంద్రాల్లో మద్దతు ధరకు పత్తిని విక్రయించే దళారీలకు అడ్డుకట్ట పడనున్నది. కనీస మద్దతు ధర పథకం కింద పత్తి సాగుదారులు ప్రయోజనాలను పొందడానికి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సీసీఐ అభ్యర్థిస్తోంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8,110గా ప్రకటించింది. కనీస ధర పొందాలంటే యాప్‌లో ముందుగా రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయ సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఏ రోజు సీసీఐ కేంద్రంలో వారు పత్తి విక్రయించాలో వివరాలు తెలుపుతూ యాప్ సమాచారం ఇస్తుంది. ఇలా చేయడం వల్ల రోజుల తరబడి నిరీక్షించాల్సిన బాధ రైతులకు తప్పుతుంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుంది. వేసవిలో సాగు చేసిన పత్తి మొదటి దశ కాపు పత్తి తీస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ దశల్లో పత్తి సాగు ఉంది. అయితే యాప్ విధానం బాగున్నా అందరి వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని రైతులు చెబుతున్నారు. స్మార్ట్ మొబైల్ ఉన్న రైతులకు మాత్రమే ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ పరిస్థితుల్లో రైతులకు యాప్ వినియోగంపై వ్యవసాయశాఖ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

పెరిగిన పత్తి సాగు..

గత ఏడాది కంటే ఈ సంవత్సరం పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. జిల్లాలో సాధారణ విస్తీర్ణం 2,29,915 ఎకరాలు కాగా ఏడాది 1,88,287 ఎకరాల్లో సాగైంది. గత ఏడాది కంటే 39,477 ఎకరాల్లో పత్తి సాగు పెరిగింది.



కస్తూర్బా పాఠశాలకు అదనపు హంగులు

మాచర్లకు రేపు ముఖ్యమంత్రి

- చంద్రబాబు పర్యటనకు విస్తృత ఏర్పాట్లు
- ఎస్‌కేబీఆర్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర బహిరంగ సభ

మాచర్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రతీ నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఈ నెల 20న మాచర్ల పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీశైలం రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఎస్‌కేబీఆర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ వేదిక ఏర్పాట్లు జరుగుతున్నాయి. సెయింట్ ఆన్ స్కూల్ ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగమంతా మాచర్లకు చేరుకుంది. శుక్రవారానికి ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టనున్నారు.



- ఎస్‌కేబీఆర్ కళాశాలలో బహిరంగ సభ ఏర్పాట్లు



లాటరీ తీస్తున్న పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా

8 మద్యం బార్లకు లాటరీ

- మిగిలిన 22 బార్లకు మళ్లీ నోటిఫికేషన్

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి ఎనిమిది బార్లకు గురువారం కలెక్టర్ కృతికాశుక్లా లాటరీ తీశారు. జిల్లాలో ఓపెన్ క్యాటగిరీలో 30 బార్లకు రీనోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో ఎనిమిది బార్లకు సంబంధించి నిబంధనల ప్రకారం 32 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. కాగా సదరు ఎనిమిది బార్లకు సంబంధించి గురువారం కలెక్టరేట్లో లాటరీ తీశారు. మిగిలిన 22 బార్లకు ప్రభుత్వం త్వరలో రీనోటిఫికేషన్ విడుదల చేస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి మణికంఠ, ఏఈఎస్ రవీంద్ర పాల్గొన్నారు.

ఉద్యానానికి సాంకేతిక ఊతం.. 'ఫార్మర్ చాట్'

- ఉద్యాన శాఖ జిల్లా అధికారి వెంకట్రావు

నరసరావుపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉద్యానశాఖ, డిజిటల్ గ్రీన్ ట్రస్ట్, మైక్రోసాఫ్ట్ సంస్థ ఫార్మర్ చాట్ మొబైల్ అప్లికేషన్ రూపొందించాయి. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యానశాఖ వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించింది. ఫార్మర్ చాట్ మొబైల్ అప్లికేషన్ రైతులకు పంట సాగు విధానాలపై అధునాతన పద్ధతులు, వాతావరణ, మార్కెట్ సమాచారంతో పాటు అవసరమైన సలహాలు పొందవచ్చని ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఐ.వెంట్రావు తెలిపారు. డిజిటల్ సాంకేతికతను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ఫార్మర్ చాట్ అప్లికేషను తీసుకురావడం జరిగిందన్నారు. రైతులు సాగు ఖర్చులను తగ్గించుకొని మంచి దిగుబడులు సాధించడానికి యాప్ దోహదపడుతుందన్నారు. ఈ సాంకేతికతను జిల్లాలోని మిరప, పత్తి రైతులు ప్రయోజనం పొందవచ్చన్నారు. రైతులు ఫార్మర్ చాట్ అప్లికేషను తమ స్మార్ట్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి మస్తాన్ వలి, ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకట్రావు

ఉద్యోగోన్నతిపై పది మందికి ఎంపీడీఓలుగా పోస్టింగ్

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో 10 మంది ఎంపీడీఓలుగా ఉద్యోగోన్నతి పొందారు. మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న నలుగురు ఏఓలకు, ఆరుగురు డిప్యూటీ ఎంపీడీఓలకు ఎంపీడీఓలుగా మండలాల్లో పోస్టింగ్ ఇస్తూ జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈఓ వీర్ల జ్యోతిబసు గురువారం ఉత్తర్వులు అందజేశారు. ప్రభుత్వం ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేసి మంచి పేరు సంపాదించాలని ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ, ఏఓ శామ్యూల్ పాల్, పూర్ణ చంద్రారెడ్డి, మినిస్టీరియల్ సిబ్బంది రాష్ట్ర నేతమోహన్‌రావు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ఎంపీడీఓలు

వి.శ్రీనివాసరావు(రాజుపాలెం), వి. వెంకటేశ్వరరావు(దాచేపల్లి) ఎస్.స్వరూప రాణి(రెంటచింతల), ఎ.ఉమాదేవి(ఈపూరు), టి. ఉషారాణి (తాడేపల్లి), సీహెచ్ శేఖర్(పిట్టల వానిపాలెం), సీహెచ్ రవిబాబు (రేపల్లె), సీ హెచ్.శ్రీనివాసరావు(నాదెండ్ల), పి.సుగుణ(దుర్గి) , కె.సాయి లీల(పెదకూరపాడు).




ఎంపీడీఓలకు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా,సీఈఓ వీర్ల జ్యోతి బసు, డిప్యూటీ సీఈఓ కృష్ణ

కోటప్పకొండలో పోలీసు అవుట్ పోస్టు ఎత్తివేత

- అసాంఘిక కార్యకలాపాలకు పోలీసులు ఊతం
- ఎస్పీ కృష్ణారావు దృష్టి సారించాలంటున్న భక్తులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రఖ్యాత శైవక్షేత్రం కోటప్పకొండను నిత్యం వేలాది మంది భక్తులు సందర్శిస్తుంటారు. భక్తుల భద్రతను పోలీసుశాఖ గాలికొదిలేస్తూ కోటప్పకొండలోని అవుట్ పోస్టును ఎత్తివేసింది. అసాంఘిక కార్యకలాపాలకు ఊతంగా పోలీసు శాఖ తీరుపై భక్తులతో పాటు ఆ పరిసర ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2014 - 2019 కాలంలో కోటప్పకొండలో పటిష్ఠ భద్రతా చర్యలను పోలీసుశాఖ చేపట్టింది. ఈ క్రమంలో అవుట్‌పోస్టును ఏర్పాటు చేసింది. ఇక్కడ విధులకు ఓ ఏ ఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్లను నియమించింది. సదరు పోలీసులు కోటప్పకొండ దేవస్థానం తో పాటు కొండ దిగువున భద్రతా చర్యలు చేపట్టేవారు. గిరి ప్రదక్షిణ మార్గంలో గస్తీ తిరిగేవారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అవుట్‌పోస్టును ఎత్తివేశారు. దీంతో కొండ ప్రాంతంలో పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఏర్పడింది. కొండ పరిసరాల్లో భక్తులపై దాడులతో పాటు, మద్యపానం, పేకాట తదితర కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇటీవల ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావు కోటప్పకొండలో భద్రతా చర్యలపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. అవుట్‌పోస్టును పునరుద్ధరించాలని, ఘాట్‌రోడ్డులోని పర్యాటక కేంద్రంపై దృష్టి సారించాలని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని ఆశిస్తున్నారు.



అధికారుల కలయిక

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నియమితులైన కలెక్టర్ కృతికా శుక్లా గురువారం 13వ అదనపు జిల్లా న్యాయాధికారి డాక్టర్ నేతి సత్యశ్రీని మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయాధికారికి కలెక్టర్ మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో నేరాల సరళి వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఇటీవల ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బీ కృష్ణారావు గురువారం మధ్యాహ్నం కలెక్టర్ కృతికా శుక్లాను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఇరువురూ కొద్దిసేపు చర్చించుకున్నారు.





అదనపు జిల్లా న్యాయ అధికారి సత్యశ్రీ మొక్కను అందజేస్తున్న కలెక్టర్, కృతికా శుక్లాకు మొక్కను అందజేస్తున్న ఎస్పీ కృష్ణారావు

మరింత 'జనరల్'గా 'టిక్కెట్' బుకింగ్..!

- రైల్వే సిబ్బంది వీపు భాగాన క్యూఆర్ కోడ్
- స్కాన్ చేసి జనరల్ టిక్కెట్‌లు పొందొచ్చు
- పండగల రద్దీ దృష్ట్యా.. రైల్వే నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాబోయే పండుగల రద్దీ దృష్ట్యా జనరల్ టిక్కెట్ల బుకింగ్‌ను రైల్వే మరింత సులభతరం చేసింది. యూటీఎస్ యాప్ ద్వారా సులువుగా టికెట్ పొందేందుకు.. కొంతమంది రైల్వే సిబ్బంది ధరించిన దుస్తుల వీపు భాగాన క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను రైల్వే శాఖ అతికించింది. దీంతో ప్రయాణికులు రైల్వే స్టేషన్లలో క్యూఆర్ కోడ్ ఎక్కడ ఉందా అనేది వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. సిబ్బంది ధరించిన జాకెట్ వెనక భాగాన ఉన్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి, కాగిత రహిత టిక్కెట్‌ని బుకింగ్ చేసుకోవచ్చు. ఎలాంటి హడావుడి లేకుండా రైలులో ప్రయాణించవచ్చు. రద్దీ అధికంగా ఉండే గుంటూరు రైల్వేస్టేషన్‌లోనూ ఈ సదుపాయాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. సిబ్బంది ధరించిన రెట్రో రిఫ్లెక్టివ్ జాకెట్ల వెనుక వైపున మాత్రమే క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుంది. యూటీఎస్/రైల్‌వన్ యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, జనరల్ టిక్కెట్లను బుక్ చేసుకునేలా సౌకర్యం కల్పించింది. స్టేషన్ కాన్ కోర్స్ ప్రాంతంలో నియమించబడిన వ్యక్తులు ఈ జాకెట్లను ధరిస్తారు. యూటీఎస్, రైల్‌వన్ యాప్‌ల ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి సిబ్బంది వారికి మార్గనిర్దేశం చేస్తారు. ఈ ముఖాముఖీ విధానం వల్ల యాప్‌లు వినియోగదారు - స్నేహపూర్వక లక్షణాల గురించి, ముఖ్యంగా క్యూఆర్ కోడ్ ఆధారిత టికెటింగ్ గురించి ప్రయాణికులలో అవగాహన కల్పించడంలో సహాయపడుతుంది. ఇది టికెట్ కౌంటర్ల వద్ద క్యూలను తగ్గించడానికి, నగదు రహిత, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.



రెట్రో రిఫ్లెక్ట్ జాకెట్ వెనక వైపున అతికించిన క్యూఆర్ కోడ్

సులభంగా టిక్కెట్ బుకింగ్..

జనరల్ టిక్కెట్ల కొనుగోలు కోసం మొదట విధించిన దూర పరిమితులను రైల్వే శాఖ ఇప్పుడు సడలించింది. రైలు వినియోగదారులు ఇప్పుడు స్టేషన్ ప్రాంగణం /రైల్వే ట్రాక్ నుంచి 5 మీటర్ల దూరంలో ఉన్న ఏ ప్రదేశం నుంచైనా టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చు. సరళంగా చెప్పాలంటే, ప్రయాణికుడు తమ ఇంటి నుంచే టిక్కెట్లను (జర్నీ/ప్లాట్‌ఫాం/సీజన్) బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు ఆర్-వాలెట్, పేటీఎం, యూపీఐ/ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ విధానాల ద్వారా చెల్లింపు చేయవచ్చు. ఆర్-వాలెట్ ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేసినప్పుడు 3 శాతం బోనస్ కూడా క్రెడిట్ చేయబడుతుంది.



ఇరికేపల్లిలో అసంపూర్తిగా ఉన్న గృహాలు

ఇళ్లు కట్టారు.. వదిలేశారు

- నివాసానికి యోగ్యంగా లేని గృహాలు
- అసంపూర్తిగా నిర్మాణం.. ప్రజాధనం వృథా
- మూడేళ్లుగా పట్టించుకోని అధికారులు, పాలకులు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా జగనన్న కాలనీలు

దాచేపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కాలనీలు కాదు.. గ్రామాలే నిర్మిస్తామన్న గత వైసీపీ పాలకుల హామీ మూడేళ్లుగా మూలనపడింది. పేదల సొంతింటి కల సాకారం చేస్తామని ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు అసంపూర్తి నిర్మాణాలతో అసాంఘీక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. దాచే పల్లి నగర పంచాయతీ ఇరికేపల్లి గ్రామ ఎస్సీ కాలనీకి దూరంగా శ్మశాన వాటిక సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్నకాలనీలో 120 ప్లాట్లకు 64 గృహాలను అసం పూర్తిగా నిర్మించారు. తలుపులు, కిటికీలు, విద్యుత్ కనెక్షన్, బండ పరుపు, ఇంటికి మెట్లు వంటి కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదు. కేవలం నాలు గు వైపుల గోడలు లేపి శ్లాబు వేసి వదిలేశారు. నీరు, రహదారుల సౌకర్యం ఏర్పాటు చేయలేదు. నివాస యోగ్యంగా లేని ఆయా ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారు లు ఆసక్తి చూపడం లేదు. దానికి తోడు పక్కనే శ్మశానవాటిక ఉండటంతో నివాసం ఉండేందుకు లబ్ధిదారులు భయాందోళన చెందుతున్నారు. రూ.కోటి కిపైగా ప్రజాధనంతోపాటు రూ.50 లక్షల విలువైన స్థలం నిరుపయోగంగా మారిందన్న విమర్శలు వస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లబ్ధిదారులంతా అర్హులు కాదన్న ఆరోపణలున్నాయి. మూడేళ్లుగా ఇళ్లకు సంబంధించి అసంపూర్తి పనులపై అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

మా ఇష్టం.. మేమింతే

సమయపాలన పాటించని సచివాలయాల సిబ్బంది

- మధ్యాహ్నం తర్వాత అందుబాటులో ఉండని వైనం
- పలు సచివాలయాల్లో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

వినుకొండ టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకు.. సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు.. ఎక్కడికక్కడ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు.. ఏర్పాటు చేసిన సచివాలయాల్లో సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను విస్మరిస్తున్నారు. పలు సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఎప్పుడు వెళ్లినా సిబ్బంది అందుబాటులో ఉండటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తమను ప్రశ్నించేది ఎవరు.. మేమింతే.. మా ఇష్టం అన్నట్లుగా పలువురు సిబ్బంది వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఏదైనా సమాచారం కోసం వెళ్తే సమాధానాలు చెప్పేవారే ఉండరని.. ఒకవేళ ఉన్నా సరైన రీతిలో స్పందించడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ స్మార్ట్‌కార్డులను ఇళ్లకు వెళ్లి స్వయంగా పంపిణీ చేయాల్సిన సచివాలయాల సిబ్బంది కొందరు డీలర్లకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం వాహనమిత్ర నగదు భరోసా ఇవ్వడంతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఆటో యజమానులు సచివాలయాలకు వస్తున్నారు. అయితే పలు సచివాలయాల్లో వారికి సమాధానాలు చెప్పేవారే లేకుండా పోయారు. ఈ పథకానికి దరఖాస్తు చేసేందుకు గురువారం చివరి రోజు. దీంతో పెద్ద సంఖ్యలో ఆటో యజమానులు సచివాలయాలకు వెళ్లగా వినుకొండలోని కొన్ని దగ్గర్ల సిబ్బంది అందుబాటు లేరు. దీంతో సాయంత్రం వరకు ఎదురుచూసిన ఆటో యజమానులు అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది తీరుపై గురువారం అధికారులకు ఫిర్యాదులు చేసి మీడియా దృష్టికి కూడా ఆటోయజమానులు తమ సమస్యను తీసుకువచ్చారు. ఆ తర్వాత కూడా పట్టణంలోని శాలివాహన పరిధిలోని 7వ సచివాలయంలో మేడిబోయిన వెంకటేశ్వర్లు (ఎడ్యుకేషన్ ప్రొసెసింగ్ అధికారి) మినహా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. కట్టకింద బజారులోని సచివాలయంలో కేవలం ఒకరు మాత్రమే విధుల్లో ఉన్నారు. తల్లిపిల్లల హాస్పిటల్ సమీపంలోని 3వ సచివాలయంలో అధికారుల కుర్చీలో కూర్చొని డీలరు కుటుంబీకులు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు. 1వ సచివాలయంలో ఇంజనీరింగ్ అధికారి సుజాత మాత్రమే అందుబాటులో ఉన్నారు. హనుమాన్‌నగర్‌లోని 11వ సచివాలయంలో సీట్లన్నీ ఖాళీగా ఉన్నాయి. మున్సిపల్ ఆవరణలోని 4వ సచివాలయంలో పలువురు లబ్ధిదారులు స్మార్ట్ కార్డుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించగా కొందరేమో భోజనాలకు వెళ్లారని.. మరికొందరు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లారని సమాధానాలు వచ్చాయి. సచివాలయాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది అందుబాటులో ఉండటంలేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్‌ను వివరణ కోరగా సచివాలయాలపై త్వరలో దృష్టి సారిస్తామన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరైన సచివాలయాల అడ్మిన్‌లు



స్మార్ట్ కార్డు కోసం వచ్చి వెను తిరిగి వెళ్తున్న దార్ల చినగురవయ్య



హనుమాన్‌నగర్‌లో ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న 11వ సచివాలయం

మనసు పెడితే.. ఆవిష్కరణలు సాధ్యమే

● పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం



గుంటూరు (విద్య) సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మనసు పెడితే.. ఏ ఆవిష్కరణలు అయినా సాధ్యమేనని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ ప్రమోషన్స్ అండ్ కొలాబరేషన్స్. ఈ సెల్ ఆధ్వర్యంలో " ఇట్స్ మై స్టోరీ" అనే ఇతివృత్తంతో గురువారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లేశం మాట్లాడుతూ తన తల్లి గంటల తరబడి కూర్చుని "అసు" పనిని చేస్తుండేదని చెప్పారు. దీని వల్ల ఆమె భుజాలు, చేతులు నొప్పితో బాధపడేవారని తెలిపారు. ఒక చీరకు అసు పోయాలంటే దాదాపు 9 వేల సార్లు చేతిని అటు ఇటూ తిప్పాల్సి వచ్చేద న్నారు. తన తల్లి కష్టాన్ని తగ్గించడానికి యంత్రాన్ని తయారుచేయాలనే సంకల్పం మొదలైందన్నారు. ఎన్నో కష్టాలు, అవాంతారల మధ్య దాదాపు 7 సంవత్సరాల పాటు నిరంతర ప్రయత్నాల తర్వాతనే "అసు యంత్రం" విజయవంతమైందని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డైరక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన కేఆర్ఎంబీ చైర్మన్



అధికారులతో మాట్లాడుతున్న కేఆర్ఎంబీ చైర్మన్ బీపీ పాండే

విజయపురిసౌత్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌ను గురువారం కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బీపీ పాండే సందర్శించారు. సాగర్ డ్యాం క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీటిని పరిశీలించారు. సాగర్‌కు వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, 420 గ్యాలరీ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రంతో పాటు కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల పనితీరును అధికారులు చైర్మన్ పాండేకు వివరించారు. అనంతరం డ్యాంపై స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఎంబీ సభ్యుడు కేకే జంజిద్, డీఈలు మురళీధర్, స్వరూపరాణి, జేఈ హిమబిందు, భారతి పాల్గొన్నారు.

20 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల



విజయపురిసౌత్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువున ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు గురువారం 20 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 588.00 అడుగులు ఉంది.ఇది 306.10 టీఎం సీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,629, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,333, 20 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,57,800, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 2,11,962 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 2,11,962 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలకు 2,03,905 క్యూసెక్కుల నీరు విడుదల

రెంటచింతల,సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 13 గేట్లను 3 మీటర్ల మేర ఎత్తి 2,03,905 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామని ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం, గిరిబాబులు చెప్పారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు రెండు యూనిట్ల ద్వారా 0.8237 ఎంయూల విద్యుదుత్పత్తి చేయగా గురువారం ఉదయం నుంచి విద్యుత్ త యారీని నిలిపివేశామన్నారు. ఎగువన సాగర్ నుంచి 2 లక్షల 5 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.36 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.984 టీఎంసీలకు సమానమన్నారు.



టెయిల్ పాండ్ : 13 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కొనసాగుతున్న వరద ఉధృతి



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతో పాటు, ప్రధాన వాగుల నుండి 1,24,746 క్యూసెక్కుల వరదనీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 1,10,100 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 8,124, పశ్చిమ డెల్టాకు 6,522 వదులుతుండగా, గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఉపేక్షించేది లేదు

● జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న జడ్పీ చైపర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా హెచ్చరించారు. తురక పాలెం ప్రజలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆమె గ్రామస్తులతో మాట్లాడారు. మరణాల గల కారణాలపై బాధితులతో మాట్లాడారు. గ్రామంలో సంభవించిన మరణాల పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి కొంత నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. గ్రామంలో పరిస్థితిలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ, డీపీఓ, ఎంపీడీవో లకి సూచనలు చేశామని వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అక్కడి పరిస్థితులను చెర్‌పర్సన్‌కు విన్నవించారు. పలకలూరు నుంచి పైపులైన్ ద్వారా తమ గ్రామానికి నీటిని అందించాలని కోరగా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటానని ఛైర్ పర్సన్ వివరించారు. అదేవిధంగా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి బిల్లులను సీఎంఆర్ఎఫ్ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్‌ఓను కోరారు. పరీక్షల రిపోర్టులను గ్రామస్తుల కోరిక మేరకు అందజేయాలని సూచించారు. అనంతరం రక్షిత మంచినీటి పథకం వద్ద ఆటోమేటిక్ ఫ్లోర్ నేషన్ విధానాన్ని సమీక్షించారు. 24 గంటలు మెడికల్ క్యాంపు, 108 అంబులెన్స్ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. చెర్సన్‌తో పాటు డి ఎం అండ్‌హెచ్‌ఓ కె.విజయలక్ష్మి, డీపీఓ సాయికుమార్, డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

● విద్యుత్ భవన్ ఎదుట జేఏసీ ఉద్యోగుల ధర్నా



నిరసన తెలియజేస్తున్న విద్యుత్ సంఘాల జేఏసీ నాయకులు, ఉద్యోగులు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగ సంఘాలు గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. గుంటూరు సంగడిగుంటలో ఉన్న విద్యుత్ భవన్ ఎదుట జేఏసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో యాజ మాన్యం మొండి వైఖరి అవలంబిస్తోందన్నారు. గత ఐదేళ్ల పాలనలో అన్ని విధాలా ఉద్యోగులు మోసపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, డైరెక్ట్ పేమెంట్‌తో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. జేఏసీ కన్వీనర్ ఎంవీ రాఘవరెడ్డి, కో- చైర్మన్ శేషారెడ్డి, ఓసీ అసోసియేషన్ నేత శ్రీనివాసరావు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు బాలకాశయ్య, కట్టా నాగరాజు, జిల్లా చై ర్మన్ ఎం.వీరాంజనేయులు, కన్వీనర్ ఎన్ విజయకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, గణపతి, సందీప్ పలువురు ఉద్యోగ సంఘాల నాయకులున్నారు.

సబ్సిడీలు ఇవ్వకుంటే వస్త్ర పరిశ్రమ మూతే

● ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ నేతల డిమాండ్



గుంటూరులోని ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్‌లో సమావేశమైన నేతలు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా వస్త్ర పరిశ్రమ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోందని ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం సబ్సిడీల బకాయిలు రూ.900 కోట్లు విడుదల చేసి ఆదుకోకపోతే మరికొన్ని నెలల్లోనే మిల్లులన్నీ శాశ్వతంగా మూతబడటం ఖాయమని తెలిపారు. గురువారం ఉదయం గుంటూరులోని ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ కార్యాలయంలో ముఖ్య నేతలు సమావేశమై చర్చించుకుని ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు. అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ పి.కోటిరావు సమస్యలను వివరించారు. 2000-15 మధ్య ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు సబ్సిడీలు విడుదల చేసేవన్నారు. దీంతో 2015 నాటికి రూ.25 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆ తర్వాత పరిశ్రమ అభివృద్ధి, విస్తరణ నిలిచిపోయిందని చెప్పారు. అమెరికాకి ఎగుమతులు క్షీణించడంతో మార్కెట్ షేరు పడిపోయిందన్నారు. 2013లో ఇక్కడి నుంచి 400 లక్షల టన్నుల బేళ్ల ఉత్పత్తి జరిగితే నేడు 295 నుంచి 300 లక్షల టన్నుల బేళ్లకు పడిపోయిందన్నారు. గతంలో యూనిట్ ధర రూ.5 నుంచి రూ.6 మధ్య ఉంటే ఒకేసారి 2020-21లో దానిని రూ.9కి పెంచారన్నారు.. కేజీ నూలు ఉత్పత్తి చేయాలంటే ఐదు యూనిట్ల విద్యుత్ వాడకం జరుగుతుంది. దీంతో ఉత్పత్తి ధర పెరిగిపోతుందన్నారు. గత పదేళ్లలో 10 నుంచి 12 పరిశ్రమలకు ఒక్క రూపాయి సబ్సిడీ కూడా విడుదల కాలేదన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.200 కోట్ల సబ్సిడీ మాత్రమే విడుదల చేసిందన్నారు. తాము ఈ సమస్యలన్నింటిని సీఎం చంద్రబాబుకు నివేదించామని, ఆయన ఒక కమిటీ వేసి అధ్యయనం చేయించారన్నారు. అయితే సబ్సిడీ విడుదలలో జాప్యం జరుగుతోందని తెలిపారు. యూనిట్‌కి రూ.2 ప్రోత్సాహకం రూపంలో ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు. అలానే ఎలక్ట్రిసిటీ డ్యూటీని గత వైసీపీ ప్రభుత్వం రూ.0.06 పైసల నుంచి ఒకేసారి రూపాయికి పెంచిందని, ఇంత డ్యూటీ దేశంలో మరెక్కడా లేదన్నారు. అసోసియేషన్ వైస్‌చైర్మన్ సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెక్స్‌టైల్స్ పాలసీ అనేది రాలేదన్నారు. దీని వలన 2018-23 మధ్య ఏర్పాటు చేసిన పరిశ్రమలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఎల్ రఘురామిరెడ్డి, పీ చలపతిరావు, కేవీరెడ్డి, జీ పవన్, జీ సాత్విక్, యూఎం కుమార్ పాల్గొని ప్రసంగించారు.

డిపాజిట్ల పెంపునకు శ్రద్ధ చూపాలి : డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, సెప్టెం బరు 18(ఆంధ్రజ్యోతి): సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల పెంపునకు అధికారులు, ఉద్యోగులు మరింత శ్రద్ధ చూపాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సూ చించారు. గుంటూరు బ్రాడీపేటలో ఉన్న ఎన్టీఆర్ సహకార భవన్‌లో గురువారం జిల్లాలోని బ్యాంకు మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని బ్యాంకుల వారీగా వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. బ్రాంచ్‌లలో అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రుణాల మంజూరులో కూడా పారదర్శకత పాటించడంతో పాటు నిబంధనలు పక్కాగా అమలు చేయాలన్నారు. రికవరీలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ సీఈవో సీహెచ్ అజయ్‌కిషోర్, జీఎంలు వీవీఎస్ ఫణికుమార్, మాధవి, ఏజీఎంలు, జిల్లా మేనేజర్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మక్కెన, సీఈవో అజయ్‌కిషోర్

40,148 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,332 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,148 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 8,265 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14400
నెంబరు. 5	10000	13800
273	----	----
341	10000	15300
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14700
షార్క్-1	----	----
బ్యాడిగి	10000	15500
దేవనూరు డీలక్స్	10000	14000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9800	12300
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14600
నెంబరు. 5	10000	13600
273	----	----
341	10000	15800
4884	10000	13700
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14800
బ్యాడిగి	10000	15400
దేవనూరు డీలక్స్	10000	14000
తాలుకాయలు	5000	7200

12 అడుగుల కొండచిలువ



కొండ చిలువతో నేచర్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు

విజయపురిసౌత్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఫిల్టర్ హౌస్ వద్ద గురువారం రాత్రి నేచర్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు 12 అడుగుల కొండ చిలువను పట్టుకున్నారు. ఫిల్టర్ హౌస్ వద్ద ఓ దుకాణంలోకి కొండ చిలువ జొరపడడంతో దుకాణం నిర్వాహకుడు సొసైటీ సభ్యులకు సమాచారం అందించారు. సొసైటీ అధ్యక్షుడు మహేష్ ఘటనా స్థలానికి చేరుకొని కొండ చిలువను పట్టుకున్నారు. ఈ కార్యక్రమలో సొసైటీ సెక్రటరీ మధు, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో యువకుడి మృతి

పిడుగురాళ్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జానపాడు రోడ్డులో గల రైల్వేగేటు సమీపంలో మాచర్ల ప్యాసింజర్ రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సుమారు 34 సంవత్సరాల వయసు కలిగిన యువకుడి మృతికి గల కారణాలు తెలియలేదని పేర్కొన్నారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సంఘం నిధుల విడుదలకు విజ్ఞప్తి



కేంద్ర పంచాయతీరాజ్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జాస్తి వీరాంజనేయులు

నరసరావుపేట, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థలకు 2025-26కు సబంధించి ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు అయన ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్ ప్రతాప్‌కు వినతి అందజేశారు. పంచాయతీలు నిధుల లేమితో ఇక్కట్లు పడుతున్నాయని వివరించారు. పారిశుధ్య పనులు చేపట్టలేని దుస్థితి నెలకొందన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు జీత భత్యాలు చెల్లించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసి వాటిని బలోపేతం చేయాలని జాస్తి విజ్ఞప్తి చేశారు.

పంట కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వడ్డి ముక్కల గ్రామం వద్ద పంట కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం వడ్డిముక్కల నుంచి యడవల్లి వెళ్లే రహదారి పక్కన ఉన్న పంట కాల్వలో వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 50 ఏళ్లు ఉన్న మృతుడి సమాచారం తెలిసిన వారు రూరల్ పోలీసు స్టేషన్లో తెలపాలని పోలీసులు కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర


● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	139, 150, 157
చికెన్ విత్ స్కిన్(కిలో)	264.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	274.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



నాజ్ అప్సర	- గుంటూరు
హరిహరమహల్	- గుంటూరు
మైత్రి ఫోనిక్స్ మాల్	- గుంటూరు
గోరంట్ల సినిమాస్	- ఒంగోలు
సంఘమేశ్వర	- తెనాలి
లక్ష్మీనరసింహ డీలక్స్	- నరసరావుపేట
మినీ వివిఎస్ఎస్	- అద్దంకి
ఊర్వశి	- మంగళగిరి
రాజ్యలక్ష్మి	- రేపల్లె
అప్సర	- టంగుటూరు
కీర్తి	- వినుకొండ
కృష్ణ మహల్	- చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ గుంటూరులో మ్యారేజ్ బ్యూరో నందు వర్క్ చేయుటకు ఫీమేల్ మేనేజర్ కావలెను. వయస్సు 30+, Q : డిగ్రీ + P.G, డేటా ఎంట్రీ వచ్చి ఉండాలి, జీతం : 20,000+ Ex.5 ఇయర్స్ ఏనీ వర్క్, సంప్ర॥ సెల్ : 96406 33359, 9393763666. SPA-6184

కావలెను

→ వైష్ణవి జూనియర్ కాలేజీ, స్టేషన్ రోడ్డు, తెనాలి నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. MS ఆఫీస్, DTP వచ్చి ఉండవలెను. వెంటనే కాలేజీలో సంప్రదించండి సెల్ : 9290769284. AJG-248924

రియల్ ఎస్టేట్

→ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మున్నెం లతీష్ గౌడ్. ఫోన్ : 9848986831 SJA-228

PLOT FOR SALE

→ విజయవాడ న్యూ లాంచింగ్ ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ గన్నవరం to పురుషోత్తపట్నం 100ft. రోడ్ ఫేసింగ్ రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA RERA 50% బ్యాంక్ లోన్. గ.21,500/- Hyma Prasad ✆ 99596 45468 AJB-255

FUNCTION HALL

→ తాడేపల్లి సలకపేటసెంటర్‌లో SSSV కన్వెన్షన్ A/C మండపము, ఫంక్షన్ మొత్తం ప్యాకేజీ, మురుగన్ క్వాలిటీ ఫుడ్, 100 కార్స్ పార్కింగ్ అద్దె కొరకు సంప్ర:94935 02289, 99499 11302 AJB-391

జ్యోతిష్యాలయం

→ పండిత్ ఏస్వీ శాస్త్రి గారు 50 సంవత్సరాలుగా ఆంధ్ర కర్ణాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్యా, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, స్త్రీ పురుష వశీకరణ, వ్యాపార, ఆర్థిక కుటుంబ సమస్యలు సంప్ర॥ 7702216858. AJO-240932

పోయినవి

స్థలం డాక్యుమెంట్ పోయినది

→ గుమ్మడిదల సీతయ్య S/o. ఏడుకొండలు, D.No: 15-98, బాపయ్యపేట, కొలకలూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, నా యొక్క ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1917/2014, (SRO, దుగ్గిరాల) దుగ్గిరాల నుండి కొలకలూరు వయా నంది వెలుగు సెంటర్లో ఆటోలో వెళ్తుండగా దారిలో ది. 17-09-2025న ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 98483 79929కు తెలుపగలరు. AJG-248925

స్థలం డాక్యుమెంట్ పోయినది

→ సుద్దపల్లి కోటేశ్వరమ్మ W/o. సాంబశివరావు D.No: 4-35, సాయిబాబాగుడివీధి, కొలకలూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, నా యొక్క ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1918/2014, (SRO, దుగ్గిరాల) దుగ్గిరాల నుండి కొలకలూరు వయా నందివెలుగు సెంటర్లో ఆటోలో వెళ్తుండగా దారిలో ది. 17-09-2025న ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 8179370235కు తెలుపగలరు. AJG-248926

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర:88024 89999 AJB-235805

CHANGE OF NAME

→ I, SUDA GUROU CHARRAAN S/o Suda Chandra Sekhar R/o 9-237, Prathipadu, Prathipadu, Guntur, Andhra Pradesh - 522034, have changed my name to SUDA VIKRAM KARTHIK. AJH-23332

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

దుర్గి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దుర్గి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ యేచూరి సునీతాసాయిశంకర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పెద్దసైదులు పారిశుధ్య కార్మికులకు బీపీ, షుగర్, దగ్గు, జ్వరం, చర్మ వ్యాధులకు పరీక్షలు జరిపి మందులను అందజేశారు. కార్యక్రమంలో పీఎస్ కృష్ణ, ఎంపీడీవో శివప్రసాద్, కప్పర అల్లూరయ్య, టెక్నీషియన్ సుబ్బారావు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం...

● దాచేపల్లి: స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20వ తేదీ నుంచి 29వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు మండల వైద్యాధికారి షాహీన్ సుల్తానా తెలిపారు. మహిళలకు బీపీ, షుగర్ పరీక్షలు, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖ, బ్రెస్ట్ క్యాన్సర్, హిమోగ్లోబిన్ పరీక్షలు, కంటి, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 20వ తేదీన దాచేపల్లి పీహెచ్‌సీలో వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

● చేతి వృత్తిదారులైన విశ్వ బ్రాహ్మణులకు బ్యాంకుల నుంచి వడ్డీలేని సబ్సిడీ రుణాలు ఇప్పించాలని మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. గురువారం మండల విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు జయవరపు నాగ బ్రహ్మాచారి, పట్టణ అధ్యక్షులు కొండా త్రయంబకాచారి అధ్యక్షతన విశ్వకర్మ జయంతి ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ 50 సంవత్సరాలు దాటిన విశ్వ బ్రాహ్మణులకు పెన్షన్, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరారు.

● పిడుగురాళ్ల: వున్నం చారిటబుల్ ట్రస్టు, వున్నం హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నారు. పట్టణంలోని శ్రీనివాసకాలనీ పార్కు స్కూల్‌లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ వున్నం నాగమల్లిఖార్జునరావు, డాక్టర్ దీపిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకట్రామిరెడ్డి చికిత్సలు నిర్వహించి మందులు అందజేస్తారని వైద్యులు నాగమల్లికార్జునరావు తెలిపారు.

● నకరికల్లు: రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఎంఆర్‌పీ ధరలకు ఎరువులను పంపిణీ చేస్తున్నట్టు ఏవో కే దేవదాసు గురువారం తెలిపారు. చాగల్లు, కండ్లకుంట, చీమలమర్రి, చేజర్ల గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో యూరియా, డీఏపీ ఎరువులను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంపని రామాంజనేయులు, పీఏస్‌లు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

● నకరికల్లు సబ్ పోస్టాఫీసులో కంప్యూటర్ విడి పరికరాలు అపహరణకు గురైన విషయంపై శాఖాపరమైన విచారణ చేపడతామని ఐపీవో యాదగిరి తెలిపారు. పోస్టాఫీసులో బయట వ్యక్తుల ప్రమేయంపై ఆరా తీస్తామని, వస్తువులు అపహరణకు గురైనట్టు తెలిస్తే ఫిర్యాదుచేస్తామని తెలిపారు.

● వర్ల సాగర్‌బాబుకు న్యాయం చేయాలని పీడీఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అన్నారు. గురువారం చేజర్లలో ప్రజా సంఘాల నేతలు ర్యాలీ నిర్వహించారు. సాగర్‌బాబు వికలాంగుడిగా మారటానికి కారణమైన విద్యుత్‌శాఖ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేజర్లలో చేపట్టిన నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరాయి. కార్యక్రమంలో ఆర్ ప్రసన్న కుమార్, కోటా నాయక్, వై వెంకటేశ్వరరావు, పిచ్చారావు, దుర్గాబాయి, కొండా నాయక్, మణికంఠ, అంజనేయులు, శ్రీను నాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి: స్కూల్ గేమ్స్ అండర్ - 19 పుట్‌బాల్ సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీలకు పట్టణంలోని విద్యాకేంద్రం జూనియర్ కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారని విద్యా కేంద్రం జూనియర్, డిగ్రీ కళాశాల డైరెక్టర్ నిమ్మగడ్డ వెంకటరావు, నిమ్మగడ్డ చిట్టిబాబులు గురువారం విలేకరులకు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కళాశాల ఆవరణలో అభినందించారు. క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పల్నాడు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

● కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరపత్రాలను గురువారం కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఓట్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమంలో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సత్తెనపల్లి నియోజకవర్గంలో కూడా ఓట్ల దొంగ మోదీ గద్దె దిగాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో చుక్కా చంద్రపాల్, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, మాదంశెట్టి వేదాద్రి, చాంద్ బాషా, షరీఫ్, కోట ఆనంద్, జెట్టి శేఖర్ పాల్గొన్నారు.

● పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్‌మేళాకు పది కంపెనీలు హాజరుకాగా 175మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఇందులో 66మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు, ప్రిన్సిపాల్ పద్మ, ప్లేస్‌మెంట్ అధికారి ఎం రవీంద్రనాయక్ నియామకపత్రాలను అందించారు.కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, సురేష్, రమ్య, వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు హాజరయ్యారు.

● రాజుపాలెం: మండలంలోని బలిజేపల్లిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం అధ్యక్షతన డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గణపవరం చైతన్య బ్యాంకు మేనేజర్ లక్ష్మీకుమార్ మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ ద్వారా నాణ్యమైన ఆర్థిక డిజిటల్ పేమెంట్స్ నిర్వహించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మహిళ పోలీస్ శివరంజని, సిసి కోటమ్మ ఉన్నారు.

● గురజాలటౌన్: బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని పులిపాడు గ్రామానికి చెందిన పుల్లేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర అధ్యక్షుడు మావటి రవికుమార్ యాదవ్ నుంచి నియామక పత్రం అందుకున్నారు.

● వెల్దుర్తి: వెల్దుర్తి గ్రామ శివారులో గురువారం మాచర్ల ఎక్సైజ్ సీఐ వెంకటరమణ తన సిబ్బందితో దాడి నిర్వహించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. దాడిలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

● గురజాలటౌన్: మండలంలోని పల్లెగుంత గ్రామంలో కూటమి నేతల ఆధ్వర్యాన నూతన రేషన్ కార్డులను గురువారం కూటమి నేతలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు జాస్తి ప్రకాష్, బ్రహ్మయ్య, వెంకట్రామయ్య, లచ్చయ్య, అప్పారావు, సాయి, డీలర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల: రెంటచింతలలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఈనెల 22నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ కేవీ నాగేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు పోస్టర్లను విడుదల చేశారు. అలాగే సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి, రామాలయం జంక్షన్‌లోని శ్రీకనకదుర్గ ఆలయం, అనేక ఇతర ఆలయాల్లో వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

● అచ్చంపేట: అచ్చంపేటలోని ఎస్సీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహించారు. పల్నాడు జిల్లా వైఎస్‌ఆర్ కార్యదర్శి సందెపోగు పున్నారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

● అమరావతి: మండలంలోని లేమల్లె గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పార్కును శుభ్రం చేసి పార్కుకు ఎన్టీఆర్ పార్కుగా పంచాయతీలో తీర్మానం చేసి గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు పీఎస్ బీ రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారానికే రణభేరి


పిడుగురాళ్ల సభలో మాట్లాడుతున్న యుటీఎఫ్ నేతలు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుటీఎఫ్ చేపట్టిన రణభేరి కార్యక్రమం గురువారం స్థానిక జడ్పీ పాఠశాల వద్ద జరిగింది. యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ ఛైర్మన్ టీఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీఛైర్మన్ ఎం హనుమంతరావు, పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి మోహన్‌రావు, రాష్ట్ర ఆడిట్‌కమిటీ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలోని సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం యుటీఎఫ్ ప్రచారజాతను పూర్వపు ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి ర్యాలీని ప్రారంభించారు. సమావేశంలో యుటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాశిం పీరా, సహాధ్యక్షులు జెవిడి నాయక్, రవిబాబు, జమాల్, శ్రీనివాసరావు, సాగర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సహాధ్యక్షురాలు భాగేశ్వరిదేవి, ఉషా శౌరిరాణి, పిడుగురాళ్ల, మాచవరం, దా చేపల్లి, కారంపూడి, దుర్గి, మాచర్ల, గురజాల, రెంటచింతల మండలాల యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన

సత్తెనపల్లి సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు హనుమంతురావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో రణభేరి ప్రచారజాత నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ప్రయోగాలతో పాఠశాల విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. వెంటనే డీఆర్సీ ప్రకటించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఈనెల 25న విజయవాడలో బహిరంగసభకు ఉపాధ్యాయులంతా తరలి రావాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు, శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

క్రోసూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలు ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఉంటేనే కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారని క్రోసూరు ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య అన్నారు. గురువారం క్రోసూరులో జరిగిన స్వస్థ్ నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ షాద్ మాట్లాడుతూ మహిళలందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ తెలిపారు. గ్రామాల్లో 104 వాహనసేవలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద మామ, మార్కెట్ యార్డు డైరెక్టర్ దుడ్డుల యోహాన్, ఐసీడీఎస్ అధికారులు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


క్రోసూరులో జరిగిన స్వశక్తి పరివార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోటయ్య


పెదకూరపాడులో మాట్లాడుతున్న డాక్టర్ వెలుగొండారెడ్డి


దుర్గి: మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ముటుకూరులో..

దుర్గి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముటుకూరులో గురువారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యాన స్వస్థ నారీ - స్వశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించి 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు, నేత్ర, దంత, క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం తదితర పరీక్షలు జరిపి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజితబాయి, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో రామాంజినేయులు, మణికంఠ, సుధారాణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంచులవారిపాలెం ప్రజలకు స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కింద సుమారు 245మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్లు రవితేజా నాయక్, రవి పౌల్ వైద్య సేవలందించారు.

కారంపూడిలో..

కారంపూడి, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాదెవారిపల్లె పీహెచ్‌సీలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ పథకంలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 138 మంది మహిళలకు వైద్య సేవలు అందించారు. 70 మందికి కంటి పరీక్షలు జరిపారు. కారంపూడిలో నిర్వహించిన శిబిరంలో క్యాన్సర్, బీపీ, షుగర్, రక్త పరీక్షలు జరిపారు. వైద్యులు రమ్య, మౌనిక, విజయనాయక్, లక్ష్మారెడ్డి, జీవీఎల్ నారాయణలు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో దోర్నాల బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ధరణికోట, అమరావతిలో..

అమరావతి, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి) స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మండలంలోని ధరణికోట, అమరావతి సబ్‌సెంటర్-1లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివరత్నకుమార్ తెలిపారు. వైద్యశిబిరాలలో చిన్నారులకు టీకాలు, బాలికలు, మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెదకూరపాడులో..

పెదకూరపాడు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని 75 తాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెలుగొండారెడ్డి అన్నారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలో గురువారం స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ పేరిట ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లను పరీక్షల ద్వారా గుర్తించిన వారికి రెఫరల్ ఆస్పత్రుల్లో చికిత్సను అందిస్తామన్నారు. అమరావతి ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ శీలమనేని మౌనిక రక్తహీనత, పోషకాహారంపై పలు సూచనలు, సలహాలను అందించారు. ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణతో పాటు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అందజేయనున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఆదిత్య, కే సుజాత, హెల్త్ సూపర్ వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మహిళలు బలమైన కుటుంబవ్యవస్థను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పీహెచ్‌సీలో నిర్వహించిన స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కిశోర బాలికలకు, మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, క్షయ, రక్తహీనత వంటి అన్ని పరీక్షలు చేసినట్టు తెలిపారు. పోషకాహారాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఓర్సు ఆనంద్ మహిళలకు మౌలిక వసతులు సమకూర్చారు. కార్యక్రమంలో డాక్టర్ దీపిక, సీహెచ్‌వో మణికుమారి, సూపర్‌వైజర్ బాషా, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రాజుపాలెం ఎంపీడీవోగా శ్రీనివాసరావు

రాజుపాలెం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాజుపాలెం ఎంపీడీవోగా వి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు నకరికల్లు ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసి పదోన్నతిపై వచ్చారు.

రెంటచింతలకు స్వరూపరాణి..

రెంటచింతల: రెంటచింతల ఎంపీడీవోగా ఎస్.స్వరూపరాణిని నియమిస్తూ జడ్పీ సీఈవో జ్యోతిబసు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె నాదెండ్ల మండలం నుంచి పదోన్నతిపై ఇక్కడకు రానున్నారు.

అనధికారికంగా యూరియా కట్టల తరలింపు

రాజుపాలెం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాజుపాలెం, చౌటపాపాయపాలెం, బ్రాహ్మణపల్లి గ్రామాలలోని రైతుల కోసం సుమారు 440 యూరియా కట్టల లోడు ఈ నెల 17న రాజుపాలెం ఆర్‌ఆర్ సెంటర్లో ఉన్న ఆర్‌ఎస్‌కే వద్దకు వచ్చింది. కొందరు రైతులు లారీ నుంచి నేరుగా ట్రాక్టర్, ఆటో, ద్విచక్రవాహనాలతో యూరియా కట్టలు తీసుకుపోయారు. ఈ విషయం తెలియటంతో ఏవో సుమారు 120 యూరియా కట్టలు తిరిగి తీసుకురావాలని హుకుం జారీచేశారు. దీంతో గురువారం సాయంత్రానికి 40 కట్టలు తిరిగి తెచ్చారు. దీనిపై ఏవో వెంకటనరసయ్యను వివరణ కోరగా ఆర్‌ఎస్‌కే సిబ్బంది అవగాహన లేక ఇలా జరిగిందని, కట్టలు మొత్తం తెప్పించి రైతుల అవసరం మేరకు సరఫరా చేస్తామన్నారు.

ఆటో ట్యాక్సీ డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలి

రెంటచింతల, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయాల్లో ఆటో, క్యాబ్ డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఈవోపీఆర్డీ పి.బాబులాల్ కోరారు. 2023లో లబ్ధి పొందినవారికి కొత్త దరఖాస్తులు అవసరం లేదన్నారు. ఈకేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయించాల్సి ఉంటుందన్నారు.

పీడీ యాక్ట్ కింద వ్యక్తి అరెస్టు

అమరావతి, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునగోడు గ్రామానికి చెందిన కొలికొండ వెంకట్రావుపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు అనంతరం గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్‌కు తరలించారు. ఎస్‌హెచ్‌ఓ వై అచ్చయ్య కథనం ప్రకారం ఎస్పీ కృష్ణారావు ఆదేశాల ప్రకారం వెంకట్రావు పరిసర ప్రాంతాల్లో సుమారు 14కేసులలో నిందితుడైనందున గ్రామంలో ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అందువలన వెంకట్రావుపై పీడీ యాక్ట్ నమోదుకు కలెక్టర్ అనుమతి తీసుకుని అరెస్టు చేశామన్నారు.

పాము అడ్డు వచ్చి ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

రెంటచింతల, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కూలీలతో మిట్టగుడిపాడు గ్రామ శివారు పొలాలకు వెళ్తున్న ఆటోకు ఎదురుగా తాచుపాము రావడంతో ఆటో బోల్తా పడిన సంఘటన గురువారం జాతీయ రహదారికి సమీపంలో జరిగింది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, అర్ధవీడు మండలాలకు చెందిన బరిగల పెద్ద ఏసయ్య, మరికొందరు ఆటోలో పనికి వెళ్తున్నారు. ఆ సమయంలో తాచుపాము ఎదురుగా వచ్చి ఆటో కిందకు దూరింది. ఇది గమనించిన డ్రైవర్ సైదులు రోడ్డు మార్జిన్ దించి సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద ఏసయ్య తీవ్రంగా గాయపడగా నరసరావుపేటలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మిగతావారిని గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. క్షతగాత్రుల ఫిర్యాదు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జున చెప్పారు.

పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ బోనస్ పంపిణీ

బెల్లంకొండ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండలో పాల ఉత్పత్తిదారులకు సంగండెయిరీ నుంచి బోనస్ పంపిణీచేసినట్టు టీడీపీ మండల కోర్ కమిటీ సభ్యులు, నాగిరెడ్డిపాలెం పాలకేంద్రం మేనేజర్ వెన్నా సీతారామిరెడ్డి పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారులకు గంగిరెడ్డిపాలెం ఇన్‌చార్జ్ మేనేజర్ నవీన్, సూపర్‌వైజర్ సాయితేజ, ప్రెసిడెంట్ వీ అనురాధ రూ 2.09లక్షలను బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ డీలర్ సుభానీ, చావల కాశయ్య పాల్గొన్నారు.


బోనస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

30 లోగా ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

రెంటచింతల, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన పేద విద్యార్థులు చదువులు కొనసాగించేలా కేంద్రప్రభుత్వం ఉపకారం వేతనం అందిస్తూ ఎన్ఎంఎంఎస్‌కు ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో 2 శివ నాగేశ్వరరావు కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7న పరీక్ష నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి చదువుచున్నవారు అర్హులన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో రెగ్యులర్‌గా చదివేవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రూ.39.40 లక్షలకు ఓర్వకల్లు చేపల చెరువుకు బహిరంగ వేలం


వేలం నిర్వహిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

అచ్చంపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓర్వకల్లు గ్రామంలోగల గంగమ్మ అమ్మవారి చేపల చెరువుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన బహిరంగ వేలంలో గ్రంథసిరి గ్రామానికి చెందిన కిలారి చెంగయ్య రూ.39.40లక్షలకు వేలంలో పాటను దక్కించుకున్నాడు. రెండు సంవత్సరాల పాటు ఇది అమల్లో ఉంటుందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈవోపీఆర్డీ, పీఎస్ పంతులునాయక్, సర్పంచ్ చెల్లి జయశ్రీ పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకురాలు మృతి.. ఎమ్మెల్యే భాష్యం, కొమ్మాలపాటి సంతాపం

క్రోసూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): క్రోసూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకురాలు షేక్ మహబూబీ అనారోగ్య కారణాలతో గురువారం మృతిచెందారు. ఆమె మృతిపట్ల ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. మహబూబీ మృతదేహంపై నియోజకవర్గ టీడీపీ నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్‌లు కాంద్రు కాశయ్య, డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డైరెక్టర్ దుడ్డుల యోహాన్, టీడీపీ నాయకులు మన్నెం శ్రీనివాసరావు, దారెడ్ల సీతారారెడ్డి, అనుముల వెంకట రామిరెడ్డి ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేయాలి

● ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

క్రోసూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో అమల్లో అలసత్వం ప్రదర్శించవద్దని, పంచాయతీ నిధులతోను, ఇతర నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్మార్ట్ కార్డుల పంపిణీ, సామాజిక పించన్‌లు సక్రమంగా అందుతున్నాయా? లేదా విచారించాల్సిన బాధ్యత ఆయా గ్రామాల అధికారులపై ఉందన్నారు. భూసర్వే, వాహనమిత్ర సర్వే తదితర కార్యక్రమాల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

820 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ


ఎరువుల బస్తాలు తీసుకువెళ్తున్న రైతులు

క్రోసూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): క్రోసూరు మండలంలో ఈ సీజన్‌లో ఇప్పటివరకు రైతులకు 821 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్టు ఏవో వీ వేణుగోపాల్ తెలిపారు. గురువారం మండలంలోని హసానాబాద్‌లో 19.8 మెట్రిక్ టన్నులు, నాగవరంలో 19.8మెట్రిక్ టన్నులు, పీసపాడులో 19.8 మెట్రిక్ ట న్నులు యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. నానో యూరియా పంటలకు ఎక్కువ దిగుబడి ఇస్తుందని తెలిపారు. పీసపాడులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంచేటి నరసింహారావు, కంచేటి పెద్దబ్బాయి, కాశిప్రసాదు, సురేష్‌పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం


అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ పి రాజేశ్వరి తదితరులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఐసిడిఎస్ పిడుగురాళ్లశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కెట్ యార్డులోని పీహెచ్‌సీలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా పీహెచ్‌సీలో పౌష్టికాహార విలువలను తెలియజేసేలా ఫుడ్‌స్టాల్ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల ఐసిడిఎస్ సీడీపీవో పి.రాజేశ్వరి మాట్లాడుతూ పోషకాహార లోపం అధిగమించేందుకు ఆకుకూరలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రమాదేవి, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మీ, కోటేశ్వరి, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెదకూరపాడు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, ఉపాధ్యక్షుడు షేక్ చాంద్ బాషా, ఎంపీడీవో సోమయాజులు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీపతి శ్యామలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 42.12 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2,05,011 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద 16,600 క్యూసెక్కుల నీరు పవర్‌జనరేషన్ ద్వారాను, లీకుల ద్వారా 400, పదిగేట్ల ద్వారా 2,37,988, మొత్తం 2,54,984 క్యూసెక్కులు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

డాక్యుమెంట్ పోయినది

నా పేరు **షేక్ లగడపాటి జాన్‌బీ** W/o. **షేక్ లగడపాటి పాపా సాహెబ్,** మాదల గ్రామం, ముప్పాళ్ళ మండలం, పల్నాడు జిల్లా, నాకు పెదకూరపాడు మండలం, కాశిపాడు గ్రామంలో ద.నెం. **884/2005**రు గ్రామ సర్వే నెం. **240-1**లో య.0-40 సెంట్లు భూమి కలదు. ఒరిజినల్ దస్తావేజు నెం. **884/2005**రు తీసుకొని నేను సత్తెనపల్లి నుండి మాదలకు ఆటోలో ప్రయాణిస్తుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు.

Ph : 9000670287

బహిరంగ ప్రకటన

[illegible] ... DOC NO : 2715/2020, S.R.O. [illegible]

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్ నెం.9030595227, 9848052914

అమృతమూర్తికి అశ్రునివాళి



మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు కష్టించి పనిచేసి,
మమ్మల్ని అల్లారు ముద్దుగా మంచి క్రమశిక్షణ
విద్యాబుద్ధులతో పెంచి పెద్దచేసి
మాకు బంగారు భవిష్యత్తుని అందించిన
ఆదర్శ గృహిణి, మా ఇంటి వెలుగు, మా తల్లిగారైన
శ్రీమతి తాళ్ళూరి రాజేశ్వరి గారు
మరణం మాకు తీరని లోటు...
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ తాళ్ళూరి రాజేశ్వరి గారు
జననం : 1965 - మరణం : 08-09-2025

భర్త : **తాళ్ళూరి రవిబాబు**
బాబు జ్యూయలర్స్ & గోల్డ్ వర్క్స్, రామాటాకీస్‌లైన్, మాచర్ల
కుమారులు - కోడలు :
తాళ్ళూరి మోహన్‌బాబు - జ్యోత్న పరమేశ్వరి
తాళ్ళూరి సురేష్ బాబు - దివ్య నాగకిరణ్మయి
కుమార్తె - అల్లుడు :
దీవి శివపార్వతి - శ్రీరామకృష్ణ కుమార్

ది. 19-09-2025 ముత్తయిదువులకు పసుపు, కుంకుమ పంచుట

పెద్దకర్మ : ది. 20-09-2025 శనివారం మధ్యాహ్నం, షరాబు బజార్, ఓల్డ్ టౌన్, మాచర్లలో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

సుందర మనోహరం సూర్యలంక తీరం

● ఆంధ్ర గోవా.. ప్రకృతి సోయగాలెన్నో.. ● పర్యాటక శాఖ సౌకర్యాలతో..మరింత ఆహ్లాదం
● భక్తుల పుణ్య ప్రదేశం..పర్యాటకులకు వినోద భరితం ● బీచ్ ఫెస్టివల్‌తో దేశవ్యాప్తంగా మరింత ఖ్యాతి



ఆహ్లాదకరమైన సూర్యలంక సముద్రతీరంలో సందడి చేస్తున్న పర్యాటకులు



బాపట్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అత్యంత సుందరమైన, ఆహ్లాదకరమైన సూర్యలంక సముద్ర తీరం విశేష ఖ్యాతినార్జించింది. భక్తజనకోటి మదిలో పదిలంగా జలాశీస్సులు అందిస్తూ.. ఎంతో ప్రాముఖ్యత, మరెంతో ప్రాధాన్యత సంతరించు కుంది. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకుల్ని కనువిందు చేస్తున్న సూర్యలంక సుందర మనోహర వేదికగా విరాజిల్లుతోంది. ఆంధ్ర గోవాగా ఖ్యాతిగాంచిన సూర్యలంక తీరం తూర్పు దిక్కు నుంచి దక్షిణ దిశగా అర్థ చంద్రాకృతిలో ఉండటం విశేషంగా పేర్కొంటారు. దీనివల్ల తుఫాన్‌లు, వరదలు సంభవించినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెబుతుంటారు. అలాగే భావదేవుని ఆశీస్సులు మెండుగా ఉంటాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. సముద్ర తీరం చదునుగా ఉండటంతో పుణ్య స్నానాలు చేసే భక్తులకు, వృద్ధులకు, పిల్లలకు ఈ తీరం ఎంతో అనువుగా ఉంటుంది. తెల్లవారుజామున సూర్యోదయం అత్యంత రమణీయంగా, శోభాయమానంగా కనిపిస్తుంది. దీనిని తిలకించేందుకు తెల్లవారు జామున భక్తులు, పర్యాటకులు ఇక్కడకు విచ్చేస్తుంటారు. పుడమి తల్లిని పులకరింప చేసే ఉదయ భానుడు లేలేత కిరణాలు తొలి చలనం ద్వారా ఆవిష్కృతమై వీక్షకులకి కనువిందు చేస్తాయి. రాష్ట్రంలోని ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ, ఉభయగోదావరి జిల్లాలు.. హైదరాబాద్ తదితర ప్రాంతాలు నుంచి లక్షలాది మంది పర్యాటకులు, భక్తులు విచ్చేస్తుంటారు. కార్తిక స్నానాల స్వర్గదామంగా విరాజిల్లుతున్న బాపట్ల సముద్ర తీరానికి విదేశీ పర్యాటకులు అనేక మంది విచ్చేస్తుంటారు. ఇక్కడకి వచ్చిన ఎందరికో ఈతీరం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



హరిత సోయగం

పచ్చదనాన్ని వెదజల్లుతూ తీరం దారిపొడువునా ఇరువైపులా విస్తరించిన అడవి ఇక్కడి మరో ప్రత్యేకత. లక్షలాదిగా విచ్చేసే యాత్రికులకు, భక్తులకు ప్రకృతి ప్రసాదించిన మడ చెట్లు.. చల్లని వాతావరణంతో కార్తీక మాసంలో బృందా వనంలా ఉంటాయి. అటవీ శాఖ సంరక్షణలోని జీడి, సరివి, జామాయిల్ తోటలు విస్తారంగా ఉండటంతో వనబోజనాధి కార్యక్రమాలకు సౌకర్యంగా ఉన్నాయి.

● కనువిందు చేసే పొగురు

సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించే పర్యాటకులకు ఇక్కడ పొగురు ప్రాంతం ఆకట్టుకుంటుంది. తీరం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ పొగురు ఉంది. కాల్వలు అన్ని సముద్రంలో కలిసే ఈ సన్నివేశం చూడ ముచ్చటగా ఉంటుంది. నల్లమడ వాగు, పేరలి కాల్వలు సముద్రంలో కలిసే ప్రాంతాన్ని పర్యాటకులు ప్రత్యేకంగా సందర్శించి తిలకిస్తుంటారు. సూర్యలంక అందాల వెనుక ఇదో అద్భుతం.

● ఆంజనేయస్వామి ఆశీస్సులు

సముద్రతీరానికి విచ్చేసే యాత్రీకులకు తీరంలో వేంచేసియున్న భజనాంజనేయస్వామి వారి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారంలా ప్రసిద్ధి పొందింది. పుణ్య దినాల్లో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. తీరానికి తూర్పు ముఖంగా ప్రతిష్ఠించిన ఈ ఆలయంలో నిత్యం భక్తులు పూజలు చేస్తుంటారు. స్వామి వారి అనుగ్రహం భక్తులపై సదా ఉంటుందని విశ్వసిస్తుంటారు.

● రవాణా, వసతి సౌకర్యం

సూర్యలంక తీరానికి విచ్చేసే యాత్రీకులకు రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. బాపట్ల పట్టణం నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యలంకను సందర్శించేందుకు ఆర్టీసీ సర్వీస్‌లు, ఇతర వాహనాలు ఉన్నాయి. బాపట్ల రైల్వేస్టేషన్ నుంచి ఇక్కడకు నేరుగా విచ్చేసేందుకు ఆటో సర్వీస్‌లు ఉన్నాయి. పర్యాటకులు సేద తీరేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏసీ కాటేజీలు అందుబాటులో ఉన్నాయి. హరితా బీచ్ రిసార్ట్స్ పేరుతో ఈ సదుపాయాలను పర్యాటక శాఖ అమలు చేస్తోంది. ఇవి కాకుండా అనేక ప్రైవేట్ అతిథి గృహాలు, లాడ్జిలు అందుబాటులో ఉన్నాయి.



సూర్యలంక సముద్రతీరంలో విహరిస్తున్న గూడపక్షులు

బీచ్ ఫెస్టివల్‌కు.. విదేశీ అతిథులు..!

ప్రకృతి ప్రేమికులకు కను విందు

బాపట్ల, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): బాపట్ల సూర్యలంక తీరంలో విదేశీ అతిథులు సందడి చేస్తున్నాయి. పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన బీచ్ ఫెస్టివల్ ఆహ్వానంతో.. తామంతా విచ్చేశామన్న సందేశం పర్యాటకులకు ఇస్తున్నాయి. పీతలు తీరంలో ముగ్గులేస్తూ.. స్వాగతం పలుకుతున్నాయి. గూడ పక్షులు విహంగాలతో ఆకాశానికి తోరణాలు కడుతున్నాయి. బంగారు ఉల్లంకి, తురగ పిగిలి, కొల్లేటి కొంగ, సోవాత గువ్వ, జాలె డేగ చేరి.. పండగను మొదలు పెట్టేశాయి.

విదేశీ అతిథులు..

దేశ, విదేశాలు నుంచి ఏటా సూర్యలంక సముద్ర తీరానికి అనేక జాతుల పక్షులు వస్తుంటాయి. 115 రకాల పక్షులు ఈ ప్రాంతానికి వస్తుంటాయని అధికారులు చెబుతున్నారు. మూడు నెలలు ఇక్కడే ఉండి.. సంతానోత్పత్తి చేసుకొని.. తిరిగి వెళ్తుంటాయి. ఆహారం కోసం వచ్చే ఈ పక్షులు మడ అడువులు, పొగురు వద్ద నివాసం ఉంటాయి. ముఖ్యంగా టిబెట్, పశ్చిమాసియా, ఐరోపా, సైబీరియా, మంగోలియా, చైనా వంటి దేశాలు నుంచి వలస వస్తుంటాయి. బీచ్ ఫెస్టివల్ నేపథ్యంలో గూడ పక్షులు గుంపులుగా వచ్చి పొగురు వద్ద కనువిందు చేస్తున్నాయి.

తీరంలో నేస్తాలు..

తాబేళ్లు ఒడ్డుకు వచ్చి గుడ్లు పెడుతున్నాయి. పీతలు ఇసుకలో ముగ్గులు వేస్తున్నాయి. బంగారు ఉల్లంకి, తురగ పిగిలి, కొల్లేటి కొంగ, సోవాత గువ్వ, జాలె డేగ చేరి.. ప్రకృతి ప్రేమికులను రారామ్మని పిలుస్తున్నాయి. ఇక మేమొచ్చాం.. పర్యాటకులదే ఆలస్యమంటూ పండగను మొదలు పెట్టాయి.



జాలెడేగ



సోవాత గువ్వ



సముద్రం నుంచి ఒడ్డుకు వస్తున్న తాబేళ్లు

ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి



వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిసున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీలు అనురాధ, ఆలపాటి, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, శ్రావణ్‌కుమార్, చినరాజప్ప, రామాంజనేయులు, బోడే ప్రసాద్


తుళ్లూరు, (వెంకటపాలెం) సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమవేశాలకు వెళ్లే ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివారావు గురువారం ఉదయం పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయనతో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, బూర్ల రామాంజనేయులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, ఆలపాటి రాజా ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఆనవాయితీ ప్రకారం శాసన సభా సమావేశాలకు వెళ్లే టప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించి వెళతారు. అయితే అనుకోకుండా ఈ కార్యక్రమం రద్దయ్యింది. దీంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే నివాళి అర్పించి అసెంబ్లీకి వెళ్లారు. జగన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు తీవ్రంగా విమర్శించారు. 11 ఎమ్మెల్యేలుంటే ప్రతి పక్ష హోదా కావాలని జగన్‌రెడ్డి అడగటం హాస్యాస్పదమన్నారు. పదిశాతం బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఉంటుందనే జ్ఞానం కూడా లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం పిరికిపందల చర్య అని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రజా గళం వినిపించలేని వాళ్లు ఎమ్మెల్యేలుగా ఎలా ఉంటారని ప్రశ్నించారు.

ఏపీ రెరా సభ్యుడిగా డీఎస్ఆర్ ప్రమాణ స్వీకారం



దామచర్ల శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) సభ్యుడిగా టీడీపీ నేత దామచర్ల శ్రీనివాసరావు ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవాడలోని కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఆయన ట్యాక్స్ కన్సల్టెంట్‌గా, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్, ప్రాక్టీషనర్స్ కన్సల్టెంట్ సంఘం అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎన్టీఆర్ స్టేడియం కార్యదర్శిగా వ్యవహరించిన దామచర్ల స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారు. డీఎస్ఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధికి పనిచేసిన డీఎస్ఆర్ రెరా సభ్యుడిగా నియమితులవడం శుభ పరిణామమన్నారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే నసీర్‌తో పాటు ఇతర ముఖ్య నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, దారపనేని నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నాయు డు ఓంకార్, మేళం సైదయ్య, డీఎస్ఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కొత్తపల్లి నాగేశ్వరరావు, మువ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్, బిల్డర్స్ నాయకులు, రాష్ట్ర ఆడిటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేవీ కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ నరేష్, వీవీ సుబ్రమణ్యం, సాదినేని శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఎన్ భారతీప్రసాద్ డీఎస్ఆర్‌కు అభినందనలు తెలియజేశారు.



ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేస్తున్న దామచర్ల శ్రీనివాసరావు

కుట్టు శిక్షణ.. కుటుంబ పోషణ

● 100 రోజులు శిక్షణ పూర్తి ● స్వశక్తితో జీవించేందుకు ఉపాధి

తీరిక సమయంలో..



ఇంట్లో పనులు పూర్తయ్యాక ఖాళీ సమయంలో కుట్టు శిక్షణకు హాజరవుతున్నా. కుట్టులో మెళకువలు నేర్చుకోవడం ఎంతో ఉపయోగపడింది.

-గోపిశెట్టి లలితకుమారి

స్వశక్తితో బతికేందుకు :



కుట్టు శిక్షణ స్వశక్తితో నిలబడేందుకు ఎంతో ఉపయోగపడింది. ఇంటి పనులకే పరిమితం కాకుండా.. కుట్టులో శిక్షణ తీసుకున్నాను.

-సీహెచ్ త్రివేణి

కుటుంబానికి ఆధారం :



భర్త చనిపోయి ఒంటరి మహిళగా.. కూలీ పనికి వెళ్లాల్సి వస్తోంది. కుట్టు శిక్షణ.. ఇంటిలో ఉండే ఎంతో కొంత సంపాదించి కుటుంబానికి ఆధారంగా నిలిచేందుకు ఉపయోగపడుతుంది.

-చిమటా నాగేంద్రం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇంటికే పరిమిత మైన మహిళలకు కుట్టు శిక్షణ ఆర్థిక వెసులు బాటును కల్పిస్తోంది. కుటుంబ పోషణకు చేయూతనిస్తోంది. గృహిణులు, ఒంటరి మహిళలు, యువతులు తీరిక చేసుకుని గురజాలలోని కుట్టు శిక్షణ కేంద్రానికి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. కుట్టులో మెళకు వలు నేర్చుకుంటూ.. స్వశక్తిపై జీవించేందుకు భరోసా పొందుతున్నారు. పిడుగురాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు



శిక్షణ కేంద్రం గత మే 21న ప్రారంభమైంది. పల్నాడులో యువతకు బతుకు దెరువు, చేతివృత్తి ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే ఆలోచనతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బీసీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడారు. పిడుగురాళ్లకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయించారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రంలో మొదటి బ్యాచ్ నేటికి 100 రోజులు పూర్తి చేసుకుంది. 90 మంది వరకు పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన యువత, మహిళలు హాజరయ్యారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతిరోజు రెండు విడతలుగా మహిళలకు వివిధ రకాల డిజైన్‌లు, కుట్టు శిక్షణ అందించారు. దూ దేకుల ఖాశింబి, షేక్ హమీషాలు పలు మెళకువలు నేర్పిస్తున్నారు. మూడేళ్ల పాటు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం పిడుగురాళ్లలోనే కొనసాగుతోంది. 100 రోజుల శిక్షణలో 75 రోజులు తక్కువ కాకుండా హాజరైన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌తో పాటు కుట్టు మిషన్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుంది.



కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు

వినియోగదారుల సంతృప్తి శాతాన్ని పెంచాలి

● విద్యుత్‌శాఖ సీఎండీ పుల్లారెడ్డి

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదా రుల సంతృప్తి శాతాన్ని మరింత పెంచేందుకు అధికారులు పనిలో మరింత శ్రద్ధ చూపాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ పి.పుల్లారెడ్డి ఆదే శించారు. గుంటూరు సంగడిగుంటలోనున్న విద్యుత్ భవన్‌లో గురువారం సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్ నేతృత్వంలో గుంటూరు సర్కిల్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరాపై ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. లో వోల్టేజ్ సమస్యలు రాకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సర్వీసుల కనెక్షన్‌లలో జాప్యం చేయవద్దని, నిబంధనల మేరకు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇక బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం చేయవద్దని, వందశాతం పూర్తి చేయా లని సూచించారు. ఇక గృహ విద్యుత్ వినియోగ దారులకు నచ్చజెప్పి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారిలో అపోహలుంటే నివృత్తి చేయాలని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్, ఈఈలు తిరుమలశెట్టి శ్రీనివాస బాబు (గుంటూరు-1), వీవీ చిరంజీవి (తెనాలి), పలువురు ఏడీఈలు, ఏఈలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, వేదికపై డైరెక్టర్ మురళీకృష్ణయాదవ్, ఎస్ఈ రమేష్

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

గ్రామాల్లో చెత్త సేకరణపై అవగాహన

వినుకొండ టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాయపాలెం గ్రామ పంచాయతీలో డోర్ టు డోర్ తడి చెత్త పొడి చెత్త ప్రమాదకర చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17వ తారీకు నుంచి అక్టోబరు రెండో తారీకు వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు జరుగుతాయని, గ్రామంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, హెచ్‌ఎం మారుతి, వెల్ఫేర్ అసిస్టెంట్ మణికంఠ, మహిళా పోలీస్ శివమ్మ, మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు

పంట కాల్వలో పడి యువకుడి మృతి


మృతిచెందిన అంకమ్మరావు

చిలకలూరిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామానికి చెందిన తన్నీరు అంకమ్మరావు (22) అనే యువకుడు పంట కాల్వలో పడి మృతిచెందాడు. చిలకలూరిపేట రూరల్ పోలీసులకు యువకుడి తల్లి వీరలక్ష్మి గురువారం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మద్యం సేవించే అలవాటు ఉన్న ఈ యువకుడు ఒకటి రెండు రోజులలో స్వామి మాల వేసుకోబోతున్నాని, మందు తాగడానికి వైన్ షాప్‌కు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. గురువారం ఉదయం బొప్పూడి ఆంజనేయ స్వామి గుడి పక్కన ఉన్న పంట కాలువలో చనిపోయి ఉన్నట్టు గుర్తించి పోలీసులకు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. రూరల్ ఎస్‌ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు

చిలకలూరిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం, గోవిందపురం గ్రామ పరిధిలో కోడిపందాల శిబిరంపై గురువారం చిలకలూరిపేట రూరల్ పోలీసులు దాడిచేసి పందేలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.8,500, మూడు కోడి పుంజులు, 11 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● యడ్లపాడు: మండలంలోని లింగారావుపాలెం గ్రామ శివారు పొలాల్లోని పేకాట స్థావరంపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. పేకాడుతున్నారన్న సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించి పేకాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న జూదరులను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివరామకృష్ణ తెలిపారు.

వినుకొండ పట్టణ సీఐ బదిలీ

వినుకొండ టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శోభన్‌బాబు అనారోగ్య కారణాలతో ఒంగోలులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు బుధవారం రాత్రి బదిలీపై వెళ్లారు. ఆయన ఎన్డీఏ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే గత సంవత్సరం ఆగస్టు 2 తేదీన వినుకొండ పట్టణ సీఐగా విధుల్లో చేరారు. నూతన సీఐ ఇంకా ఖరారు కాలేదు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి: జేఏసీ డిమాండ్

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా 1.25లక్షల మంది సచివాలయ ఉద్యోగులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పల్నాడు జిల్లా విలేజ్ వార్డు సచివాలయ ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతిక శుక్లాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొమ్మాలపాటి ప్రతాప్‌కుమార్, చెన్నయ్య, కరిముల్లా, మేడా నాగేశ్వరరావు, ఆంజనేయులు, జయలక్ష్మి, చింతా అంజనేయులు, జె ఆనంద్‌కుమార్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. 15 రోజులలో సమస్యలు పరిష్కరించకపోతే ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డు, సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు.

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

● ప్రజా సంఘాల డిమాండ్

వినుకొండ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యాన్ని సామాజిక చైతన్యం వైపు నడిపించిన విశ్వకవి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని గుర్రం జాషువా గుంటూరు, పల్నాడు జిల్లా సాధన సమితి కన్వీనర్ అట్లూరి విజయకుమార్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాషువా ఒక ప్రాంతానికో ఒక రాష్ట్రానికో పరిమితమైన కవి కాదన్నారు. సమావేశంలో జాన్ సుందర్, న్యాయవాది వంకాయలపాటి రవి, సీపీఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మారుతీప్రసాద్, సీపీఎం అధ్యక్షుడు బొంకూరి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దాసయ్య, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, సీపీఐ ఇన్చార్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొంతు నుంచి సూది ముక్క తొలగింపు

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈపూరు మండలం నల్లగొండ తండాకు చెందిన లక్ష్మీబాయి భోజనంలో కలిసిన పదునైన సూది ముక్కను మింగింది. సదరు మహిళ పట్టణంలోని డాక్టర్ ఐల శ్రీనివాసును సంప్రదించారు. ఆయన ఎండోస్కోపీతో గొంతులో ఇరుక్కున్న సూదిముక్కను తొలగించారు. మహిళ కుటుంబ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సమయపాలన పాటించని అర్బన్ వైద్యశాల సిబ్బంది


3.39గంటలకే మూసిఉన్న హనుమాన్‌నగర్ అర్బన్ వైద్యశాల

వినుకొండ టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అధికారుల పర్యవేక్షణ కొరవడి సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో హనుమాన్‌నగర్ అర్బన్ వైద్యశాలలో సేవలు అంతంతమాత్రంగా ఉంటున్నాయి. వర్షాలతో పెరిగిన అపరిశుభ్రత, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అందుబాటులో ఉన్న వైద్యశాలకు వచ్చిన రోగులకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్ అర్బన్ హాస్పటల్ గురువారం సాయంత్రం 3.39 గంటలకే తాళాలు వేసి ఉండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వైద్యశాలలపై దృష్టిసారించి రోగులకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై డీఎంహెచ్‌వో రవికుమార్‌ను వివరణ కోరగా తన సహాయకుడి ద్వారా ఫోన్‌లో సార్ బిజీగా ఉన్నట్లు తెలియజేశారు.

పలు నిర్ణయాలను అటకెక్కించిన జగన్ ప్రభుత్వం

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


చిలకలూరిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తాను పౌర సరఫరాలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం తీసుకున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయంతో పాటు పలు నిర్ణయాలను జగన్ ప్రభుత్వం అటకెక్కించిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం విమర్శించారు. పట్టణంలోని 12వ వార్డులో ఆయన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జగన్ పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లు, రేషన్ కార్డులు సహా ప్రతి దానిపై తన ఫొటో ఉండాలనే బొమ్మల పిచ్చి పరాకాష్టకు చేరిన కారణంగా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేయకుండా పక్కన పెట్టేశాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలు అమలుచేసి, ప్రజలు మెచ్చేలా పరిపాలన సాగిస్తోందన్నారు. ప్రజలకు మేలు కలిగే నిర్ణయం కాబట్టే అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై ప్రభుత్వం వివరణాత్మక చర్చ చేపట్టిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులను నిలిపివేయాలి

యూటీఎఫ్ రణభేరిలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు


రణభేరి బైక్ ప్రచార జాతలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

చిలకలూరిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యా బోధన కన్నా ఉపాధ్యాయులకు ఇతర పనులు ఎక్కువయ్యాయని, వాటిని నిలుపుదల చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు గురువారం అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమై 19వరకు జరిగే రణభేరి బైక్ ప్రచార జాత బాపట్ల జిల్లా మార్టూరు నుంచి పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శారదా హైస్కూల్ వద్దకు చేరింది. ఈ రణభేరి బైక్‌ర్యాలీ జాతాను ప్రారంభించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని పాఠాలు బోధించే వాతావరణం కల్పించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను పాటించాలన్నారు. 12 పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నరసరావుపేటకు బయలుదేరి వెళ్ళింది. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.మల్లేశ్వరరావు, ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, జిల్లా ప్రధాన బాధ్యులు ఎస్‌కె ఖాసీం పీరా, జేవీడీ నాయక్, ఏ.భాగేశ్వరిదేవి, బి.రవిబాబు, జిల్లా కార్యదర్శులు కె.తిరుపతిస్వామి, ఎ.శ్రీనివాసరావు, నాసరరెడ్డి, అరుణ్‌కుమార్, ప్రేమ్ కుమార్, ఎస్.సుందరరావు, డీవీ లింగయ్య పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి జాతా నరసరావుపేట పట్టణంలో గురువారం నిర్వహించారు. దీనిలో పట్టణంలో బైక్ ర్యాలీ చేసి, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రణభేరి కార్యక్రమంలో టీఎస్‌ఎల్‌ఎస్ కన్వీనర్ మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌రావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు పీ ప్రేమ్‌కుమార్, జిల్లా సహాధ్యక్షుడు జేవీడీ నాయక్, జిల్లా కోశాధికారి రవిబాబు, సహాధ్యక్షురాలు ఏ భాగేశ్వరి దేవి, మహిళా కార్యదర్శి ఉష సౌరీరాణి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం


పూర్వవిద్యార్థులు ఏర్పాటుచేసిన పంపును ప్రారంభిస్తున్న హెచ్‌ఎం విజయలక్ష్మి

శావల్యాపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం అభినందనీయమని హెచ్‌ఎం బొడ్డపాటి విజయలక్ష్మి అన్నారు. శావల్యాపురం జడ్పీపాఠశాల్లో 2001-2002 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు రూ.18వేలు ఖర్చుతో పాఠశాలల్లో చేతిపంపును ఏర్పాటుచేశారు. పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్‌కుమార్, హెచ్‌ఎం విజయలక్ష్మి గురువారం ఆ చేతిపంపును ప్రారంభించారు. చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్యార్థులకు అన్ని విధాలుగా ఎంతో తోడ్పాటునందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ కొడాలి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి: ఎంఈవో-2 లలితకుమారి

శావల్యాపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో-2 పుసులూరి లలిత కుమారి అన్నారు. గ్లోబల్ హ్యాండ్‌వాష్‌డేని పురస్కరించుకొని స్థానిక జడ్పీపాఠశాల్లోని విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకొనే విధానంపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బొడ్డపాటి విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ కొడాలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విడతలవారీగా ఎరువులు తీసుకోవాలి


● మండల తహసీల్దార్ అర్జున్‌నాయక్

శావల్యాపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతులు అన్ని విడతలకు ఒకేసారిగా ఎరువులు తీసుకొని నిల్వ పెట్టుకోవడం వల్ల మిగిలిన రైతులు ఇబ్బంది పడతారని, కాబట్టి రైతులు విడతలవారీగా ఎరువులు తీసుకోవాలని సొసైటీ చైర్మన్ గోపాళం శివప్రసాద్ అన్నారు. కారుమంచిలోని సొసైటీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంఏవో రామినేని రామారావు, ఎస్‌ఐ లేళ్ళ లోకేశ్వరరావుతో కలసి గురువారం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ఎంఏవో రామారావు మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీలను వాడటం వల్ల రైతులకు ఖర్చుతగ్గడమే కాక పంటలకు ఉపయోగకరంగా ఉంటుందని, రసాయన ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలన్నారు. సొసైటీకి 440 బస్తాల యూరియా రాగా రైతులందరికీ పారదర్శకంగా అందజేశామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో యేరువ వెంకట నారాయణ, ఏఎస్‌ఐ బాజీ, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు లయోలా విద్యార్థుల ఎంపిక

వినుకొండ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎన్‌యూలో జరిగిన అథ్లెటిక్స్ మీట్‌లో నాగిరెడ్డిపల్లి సమీపంలోని లయోలా పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జ్ఞానదేవన్, హెచ్‌ఎం ఫాదర్ అవినాష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థి కంచర్ల నాగసాయి పెంటఅథెలిన్‌లో 600 మీటర్లు, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, అండర్-16, 600 మీటర్లలో 10వ తరగతి విద్యార్థి తెల్లమేకల వెంకట శివ ప్రసాద్ 2వ స్థానం, అండర్-16, 60 మీటర్లలో 10వ తరగతి విద్యార్థి భువనగిరి ఏడుకొండలసాయి 2వ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగే అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఫాదర్ లియో, ఫాదర్ జోసఫ్, బ్రదర్ జాన్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.కొండలు అభినందించారు.

బాక్సింగ్ పోటీలలో ఎస్ఎస్ఎన్ విద్యార్థి ప్రతిభ


ఎం.శివసాయి శ్రీకర్

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా బాక్సింగ్ జట్టులకు 64-69 కేజీల కేటగిరిలో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎం.శివసాయి శ్రీకర్ ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ గురువారం తెలిపారు. నరసరావుపేట సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్‌లో ఎం.శివసాయి శ్రీకర్ ప్రథమ స్థానంలో నిలిచి ఉమ్మడి గుంటూరు జిల్లా బాక్సింగ్ జట్టుకు ఎంపికయ్యాడన్నారు. రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఎం.శివసాయి శ్రీకర్‌ను పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్త, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రభుత్వం కృషి: జగ్గారావు

ఈపూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో పారిశుధ్యం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. మండలంలోని గుండేపల్లి గ్రామంలో మ్యాజిక్ డ్రైయిన్స్ నిర్మాణానికి గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వర్షపునీరు నిల్వ ఉండకుండా భూమిలోకి ఇంకేవిధంగా డ్రైయిన్స్ నిర్మాణం చేస్తారన్నారు. పల్నాడు జిల్లాలో నాలుగు పంచాయతీలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారన్నారు. ఈపూరు మండలంలో గుండేపల్లి పంచాయతీని ఎంపికచేసి మొదటిగా ఉపాధి హామీపథకం నిధులతో 2 వందల మీటర్లు మ్యాజిక్ డ్రైయిన్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అబ్బూరి ఏడుకొండలు, కాసరగడ్డ మల్లికార్జునరావు, అయినాల కోటేశ్వరావు, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో పుష్పరాజ్, రోజా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ


అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 8 మంది వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు గురువారం తెలిపారు. 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఆవుల భూమిక నీలాంబరి 1000 మీటర్లు రన్నింగ్‌లో మొదటి స్థానం, 400 మీటర్లు రన్నింగ్‌లో మూడో స్థానం సాధించారు. పసుపులేటి తిరుపతమ్మ షాట్‌పుట్‌లో రెండో స్థానం, 100 రన్నింగ్‌లో మూడో స్థానం పొందారు. పిన్నెబోయిన స్రవంతి షాట్‌పుట్‌లో మూడో స్థానం సాధించారు. అండర్-18 బాలుర విభాగంలో కొప్పుకొండ వెంకటవసంత చరణ్ జావెలిన్ త్రోలో మొదటి స్థానం, బూదాల చైతన్య హైజంప్‌లో రెండో స్థానం, 110 హర్డిల్స్‌లో మూడో స్థానం, గోలసం శ్రీనివాస్ 100 మీటర్ల పరుగు పందెంలో రెండో స్థానం, 200 మీటర్లు పరుగు పందెంలో రెండో స్థానం, ధన్నవరపు త్రినాథ్ షాట్‌పుట్‌లో రెండో స్థానం, 110 హర్డిల్స్‌లో మూడో స్థానం, ధర్మవరపు శివాజీ 1000 మీటర్లు రన్నింగ్‌లో మూడో స్థానం సాధించారు. విజేతలుగా నిలచిన విద్యార్థులు ఈ నెల 27, 28, 29 తేదీలలో ఏలూరులో జరిగే స్టేట్‌మీట్‌లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు కట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పీపీ అచ్యుతరావు, పీడీ రాయల ఆంజనేయులు అభినందించారు.

ఎరువుల కొరత లేదు: మండల వ్యవసాయాధికారి రామారావు

ఈపూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు అన్నారు. ఈపూరు సొసైటీలో గురువారం రైతులకు తహసీల్దారు ఏ నళిని, చైర్‌పర్సన్ విడపలపాటి హనుమయ్యతో కలిసి ఏవో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, సీఈవో పోక కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విప్పర్ల ఎంపీపీ పాఠశాలలో స్వచ్ఛ పక్వాడా

రొంపిచర్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్ల ఎస్సీ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులు శుభ్రపరుచుకోవటం గురించి పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. అభివృద్ధి ప్రతిపాదనలను తయారు చేశారు. విద్యార్థులు పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా పారిశుధ్యం పాటించాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. మిషన్ జల్ జీవన్, మిషన్ జలశక్తి అభియాన్ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మారుతీరావు, మల్లికార్జునరావు, లక్ష్మయ్య, ఎస్‌ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర జట్టుకు సంసిద్ విద్యార్థుల ఎంపిక

కనమర్లపూడి (శావల్యాపురం) సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 17న జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా జట్ల ఎంపికల్లో మండలంలోని కనమర్లపూడి గ్రామ సమీపంలోని సంసిద్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుతంగా రాణించి పతకాలను సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం సాగర్‌బాబు గురువారం తెలిపారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని హంసవర్షిత లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానాన్ని, 60మీటర్ల షార్ట్ రన్‌లో ద్వితీయ స్థానాన్ని, 600మీటర్ల రన్నింగ్‌లో తృతీయస్థానాన్ని సాధించిందని, నాసరయ్య షార్ట్‌పుట్‌లో ద్వితీయస్థానాన్ని, 600మీటర్ల రన్నింగ్‌లో నాల్గో స్థానాన్ని సాధించాడని, వరుణ్‌కార్తీక్ 60మీటర్ల పరుగులో ప్రథమ స్థానాన్ని, లాంగ్‌జంప్‌లో ద్వితీయస్థానాన్ని సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పీడీ నాగరాజును హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నదే లక్ష్యం

● నడికట్టు రామిరెడ్డి


రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నడికట్టు రామిరెడ్డి

నాదెండ్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్న లక్ష్యంతోనే సింథటిక్ రన్నింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి అన్నారు. చిరుమామిళ్లలోని నడికట్టు రామిరెడ్డి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ.50 లక్షల సొంత నిధులతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులను గురువారం రామిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు వందల మీటర్ల సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణం వల్ల రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న ట్రాక్ తరహాలోనే నిర్మాణం జరుపుతున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ ట్రాక్ పనులను త్వరలో పూర్తి చేస్తామని వివరించారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయుడు కిషోర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెన్‌ట్రీ లాబ్స్‌కు 11 మంది తిరుమల విద్యార్థుల ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన జెన్‌ట్రీ లాబ్స్ కంపెనీకి 11మంది తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వైవీ నారాయణ గురువారం తెలిపారు. ఈ నెల 11న కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈ ఘనత సాధించారన్నారు. టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించి సీఎస్‌ఈ చెందిన ఏడుగురు, ఐటీకి చెందిన ఇద్దరు, ఏఐఎంఎల్‌కు చెందిన ఒకరిని కంపెనీ ప్రతినిధి నరేంద్ర వర్మ ఎంపిక చేశారన్నారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.3 లక్షలు ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం. సాంబశివరావు, చైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు అధ్యాపకులు అభినందించారు.

కమాండర్ లెఫ్టినెంట్ రాజేష్‌బాబుకు సత్కారం


రాజేష్‌బాబును జ్ఞాపికతో సత్కరిస్తున్న కల్నల్ అలోక్ త్రిపాఠి

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్ర జ్యోతి): ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన తాల్ సైనిక్ క్యాంప్-2025లో ఏపీ అండ్ టీ డైరెక్టరేట్ బాయ్స్ కంటింజెంట్ విశిష్ట ఫలితాలు సాధించిందని ఎన్‌ఈసీ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. మొత్తం 17 డైరెక్టరేట్‌లతో పోటీపడి ఏపీ అండ్ టీ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా రెండో స్థానాన్ని సాధించిందన్నారు. ఈ సందర్భంగా ఏపీ అండ్ టీ డైరెక్టరేట్ బాయ్స్‌లోని కంటింజెంట్ కమాండర్ లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబును గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి, కల్నల్ రేడ్రిక్‌లాన్స్‌లు మెడిలియన్‌తో ఘనంగా సత్కరించారు. లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ పరిధిలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కాళాశాలలో ఎంబీఏ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిసున్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబు మాట్లాడుతూ తనకు మద్దతుగా నిలిచిన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

కలెక్టర్‌కు డిగ్రీ కళాశాల అసోసియేషన్ అభినందనలు


కలెక్టర్ కృతికా శుక్లాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డిగ్రీ కళాశాల అసోసియేషన్ నాయకులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లాను ఉమ్మడి గుంటూరు జిల్లా డిగ్రీ కళాశాలలో అసోసియేషన్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాయల శ్రీనివాసరావు, సెక్రటరీ సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ శ్యామ్, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సతీష్‌థావన్ స్పేస్ సెంటర్‌ను సందర్శించిన ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ సీఎస్‌ఈ, ఈసీఈ విద్యార్థులు

స్పేస్ సెంటర్‌ను సందర్శించిన ఏఎంరెడ్డి విద్యార్థులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌ను ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సీఎస్‌ఈ, ఈసీఈ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున గురువారం తెలిపారు. ఇస్రోలో జరుగుతున్న ఉపగ్రహ ప్రయోగాలు, రాకెట్ లాంచ్ సదుపాయాలు, కంట్రోల్ సిస్టమ్స్, స్పేస్ రీసెర్చ్ టెక్నాలజీలు వంటి అనేక విభాగాలను పరిశీలించారు. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు విద్యార్థులతో చర్చించి భవిష్యత్తు అవకాశాలు, స్పేస్ టెక్నాలజీ ప్రాముఖ్యంపై విపులంగా వివరించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ పర్యటన విద్యార్థులకు కొత్త ఆలోచనలను, శాస్త్రీయ దృక్పథాన్ని అందించిందన్నారు.

ఉపాధ్యాయుడు జున్నుసాహెబ్‌కు సత్కారం

యడ్లపాడు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుడు జున్నుసాహెబ్ సేవలు ప్రశంసనీయమని కొండవీడు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అన్నారు. మండలంలోని కొండవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న షేక్ జున్ను సాహెబ్ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జున్ను సాహెబ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు గురువారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ షేక్ రసూల్, గ్రామ పెద్దలు వీరయ్య, షేక్ సైదా, రిహానా, ఉపాధ్యాయులు సత్యన్నారాయణమూర్తి, బీఎస్‌ఎల్ రాజు, ఆంజనేయులు, సుందరమ్మ, శ్లీవమ్మ, సీహెచ్ ఉమ, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఆవశ్యకతపై పోటీలు

నూజెండ్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ పాఠశాలలో గురువారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛత ఆవశ్యకతపై అంశంపై వ్యాస రచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ ఉమాదేవి, ఎంఈవో సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.